BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ 02-04-2025

W W W . E P A P E R . M A H A A D A I L Y . C O M

ANN తెలుగు





## నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన కంది మౌన శ్రీనివాసరెడ్డి

### విష్ణు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ లో నూతనంగా నెలకొల్పిన విష్ణు హాస్పిటల్ ప్రారంభ వేడుకల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి గారు పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి నూతన హాస్పిటల్ ను ప్రారంభించి ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ రోహన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మంచి నాణ్యమైన సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం యాజమాన్యం కంది మౌనా శ్రీనివాస రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,తాజా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్,నాయకులు ముక్కెర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కీలక పదవి?

### జడ్పీ ఛైర్మన్‌గా బరిలో నిలిపే యోచనలో అధిష్టానం

### టాస్క్ తో పాటు శిక్షణా కార్యక్రమాలతో మంచి పేరు

### ముఖ్యమంత్రి ఆశీస్సులతో ముందుకు

### రిజర్వేషన్ మార్పుపై ధీమా.. జూన్ ఆఖర్లో స్థానిక నగారా

**నాగర్ కర్నూల్, మహా:** నాగర్ కర్నూల్ జిల్లా రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయా? కల్వకుర్తి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక ముద్ర వేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరుడిగా గుర్తింపుపొందిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాజకీయంగా మరో మెట్టు ఎక్కబోతున్నట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ఆశించి తీవ్రంగా కష్టపడ్డ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సర్వేలు అనుకూలంగా ఉన్నా, రాజకీయ సమీకరణల రీత్యా సీఎం బరి నుండి తప్పుకోవాలని ఆదేశించడంతో పార్టీ నియమించిన అభ్యర్థి గెలుపుకోసం కష్టపడి పనిచేశారు. కల్వకుర్తి పై కాంగ్రెస్ జెండా ఎగరడంలో సుంకిరెడ్డి ఫ్యాక్టర్ కీలకంగా పనిచేసింది. అయితే ఎన్నికల తర్వాత కూడా.. కల్వకుర్తి ప్రజల కోసం, ప్రధానంగా యువత కోసం సేవా కార్యక్రమాలు కొనసాగించడం ప్రభుత్వాన్ని ఆకర్షించింది. సేవ పట్ల, యువతను ప్రగతిపథంలోకి తీసుకురావాలన్న పట్టుదల చూసి టాస్క్ సివోవోగా నియమించారు. దీని ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు ఇస్తూ వివిధ ప్రైవేట్ కంపెనీలలో వందలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఇంకా హెల్త్ క్యాంప్స్, అవగాహన కార్యక్రమాలు, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో యువతకు ఓ దిక్సూచిలా మారాడు. రాజకీయాల్లోకి రాకముందు ఐక్యతా ఫౌండేషన్ ద్వారా, వచ్చాక టాస్క్ ద్వారా కూడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి ట్రాక్ రికార్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హైకమాండ్ కు నివేదికలు అందాయి. ప్రతీ నియోజకవర్గంలోని నేతల తీరుపై ఎప్పటికపుడు హైకమాండ్ కు నివేదికలు అందుతాయి. వీటి ఆధారంగానే పదవులకు అర్హత లభిస్తుంది. పైరవీలతో పదవులిచ్చే కల్చర్ ఇపుడు పూర్తిగా మారిపోగా, స్థానికంగానే ఉంటూ పట్టుదలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువ నాయకుడిని జడ్పీఛైర్మన్ గా నిలపాలన్న యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.



## హైకమాండ్ సర్వేలు

జిల్లాల్లో బలమైన నేతలు, పార్టీకి మరో 20ఏళ్ళు పనిచేయగల నేతలపై రాహుల్ గాంధీ టీమ్ ప్రత్యేక సర్వే నిర్వహించింది. అమెరికాలో విలాస జీవితాన్ని వదిలి ప్రజల కోసం తన సొంత ప్రాంతం కల్వకుర్తి బాట పట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిపై హైకమాండ్ లో ప్రత్యేక అభిమానముంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ఆదర్శంగా, స్ఫూర్తిగా రాజకీయాలు కొనసాగిస్తున్న సుంకిరెడ్డి నిరంతరం ప్రజలతో ఉంటూ దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నేతలనే ఆశ్చర్యపరుస్తున్నాడు. కమిట్ మెంట్ కు మారుపేరుగా సుంకిరెడ్డి నిలుస్తున్నారన్న అభిప్రాయం కల్వకుర్తి నియోజకవర్గంలో, నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పడుతోంది. జూన్ ఆఖర్లో లేదా జూలై మొదటివారంలో జిల్లా పరిషత్ ఎన్నికలు జరగనుండగా, జడ్పీ ఛైర్మన్ల రిజర్వేషన్లు మారిపోనున్నాయి. ఈ క్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి నాగర్ కర్నూల్ జడ్పీఛైర్మన్ లేదా తర్వాత ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశముందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.



# బీసీలది ధర్మయుద్ధం

*మోదీ దిగి రావాల్సిందే...*

### జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు.

# మంత్రివర్గ విస్తరణ అంటే శాఖల మార్పే

### అధికారులకు భయం.. భక్తి లేవు: మంత్రి జూపల్లి కృష్ణారావు



మంత్రివర్గ విస్తరణ జరగల్సిన అవసరం ఉందని, మంత్రివర్గ విస్తరణ అంటేనే.. శాఖల మార్పు అన్నట్లే నని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు కూడా మంత్రివర్గంలో మరో అవకాశం ఉంటుందని భావిస్తున్నానని, సీఎం తమ జిల్లా నుంచి ఉన్న.. రాష్ట్రం పైన ఆయన ఫోకస్ ఉంటుందని, అధికారులకు భయం అయిన ఉండాలి.. భక్తి ఆయన ఉండాలి..రెండు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అన్ని నేనే చేస్తున్న కదా. ధర్నాలు.. ధర్నా చౌక్ లు ఎందుకు అన్న అహంభావంగా వ్యవహరించారని,మంత్రులకు కూడా అవమానాలు జరిగాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి.. విద్యకు చేసింది ఏంటి..? కేసీఆర్ మంత్రివర్గంలోఇండస్ట్రియల్ మంత్రిగా సీఎస్ ఆర్ నిధులు విద్యపైన ఖర్చుచేయాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చెప్పానన్నారు.